విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com కర్నూలు, ఆదివారం 16, ఫిబ్రవరి 2025

ఇంకుడు గుంత నిర్మాణం ప్రారంభం

విశాలాంధ్ర-డి.హీరేహాళ్ : మండలంలోని కల్యం గ్రామంలో ఇంకుడు గుంత నిర్మాణ పనులను టీడీపీ సీనియర్ నాయకుడు కల్యం తిప్పే స్వామితో కలిసి డిఎల్ డివో నాగేశ్వరరావు, మండల అభివృద్ధి అధికారి దాసా నాయక్, ఈఓఆర్‌డి యోగానంద ఆధ్వర్యంలో భూమి పూజ చేసి ప్రారంభించారు. అనంతరం అధికారులకు పూలమాలలతో శాలువాతో నాయకులు సత్కరించారు. కార్యక్రమంలో ఏపీవో, ఓబన్న, క్షేత్ర స్థాయి సహాయకుడు నాగరాజు, తెదేపా నాయకులు మాజీ సర్పంచ్ పరమేశ్వర, బంక్ పరమేశ్వర, మహేష్, మంజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో ఉండే సంపద కేంద్రాన్ని డియల్ డిఓ పరిశీలించి గ్రామ స్థాయి అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

చాబాల గ్రామపంచాయతీలో

విశాలాంధ్ర-ఉరవకొండ : వజ్రకరూరు మండలం చాబాల గ్రామపంచాయతీలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం మాల వీధిలోని దాసరి బుసప్ప ఇంటి వద్ద వ్యక్తిగత ఇంకుడు గుంతలకు గ్రామ సర్పంచ్ మల్లెలు జగదీష్ భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరు కూడా ఇంకుడు గుంతలు తీసుకోవాలని దీనివల్ల మురికి నీరు రోడ్లమీద ప్రవహించకుండా ఇంకుడు గుంతల్లోకి వెళ్తాయని, దీనివల్ల మన ఆరోగ్యం బాగుంటుందని అన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు దాసరి పెన్నోబిలం, మేక నాగరాజు, దాసరి బుసప్ప, ఆర్డిటి బుగ్గయ్య, టెక్నికల్ అసిస్టెంట్ ఎర్రి స్వామి, ఫీల్డ్ అసిస్టెంట్ ఓబుళపతి మహిళలు సరోజమ్మ, ఓబులమ్మ, లొక్కమ్మ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దుదాం

విశాలాంధ్ర-శెట్టూరు : స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర దివస్ లో భాగంగా శనివారం మండల పరిధిలో యాటకల్లు గ్రామంలో స్వచ్ఛ్ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల్ స్పెషల్ ఆఫీసర్ ఎస్ఈ సురేష్ కుమార్, ఇంచార్జ్ ఎంపీడీవో రఘు రామారావు, ప్రజా ప్రతినిధులు విద్యార్థులతో కలిసితో గ్రామపురవీధుల్లో నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఏప్రిల్ నాటికి సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్ ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్‌లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఈరన్న,ఆర్డబ్ల్యూసీ ఏఈ సురేంద్ర ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి రుద్రన్న,అశోక్ పాల్గొన్నారు.

వారసత్వ కట్టడాలను పరిశుభ్రంగా ఉంచుకొందాం

విశాలాంధ్ర-గుత్తి: పట్టణం ప్రాచీన గుత్తి కోట ప్రాంగణంలో శనివారం పర్యాటకశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర అని కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మన పరిసర ప్రాంతాలను, వారసత్వ కట్టడాల, పురాతన దేవాలయాల ప్రాంతాల వద్ద పరిశుభ్రంను పాటించాలని ప్రజలకు తెలియజేశారు. జిల్లా పర్యాటక అధికారి ఆధ్వర్యంలో పర్యాటక గైడ్ రమేష్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గేట్స్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు గుత్తి కోట సంరక్షణ సమితి సభ్యులు, విజయ్ భాస్కర్, రాజశేఖర్ రెడ్డి, బాబాసాహెబ్, కేంద్ర పురావస్తు శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

విష జ్వరాల పట్ల జాగ్రత్తగా ఉండాలి

విశాలాంధ్ర-యాడికి: బోయరెడ్డిపల్లి గ్రామంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు శనివారం అంగన్వాడీ సెంటర్‌లో స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ మీద గ్రామ ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు డెంగీ, మలేరియా చికెన్ టైఫాయిడ్ జ్వరాల మీద ప్రజలకు అవగాహన కల్పించారు. వీరన్న పల్లె గ్రామంలో గ్రామ ప్రజలకు వ్యక్తిగత పరిశుభ్రత తోపాటు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు జీనత్ ప్రమీల ఆశా కార్యకర్తలు సుభాషిని నాగజ్యోతి అంగన్వాడి టీచర్ పాల్గొన్నారు.

16న భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ వార్షికోత్సం

విశాలాంధ్ర-తాడిపత్రి: కడప రోడ్డు, భ్రమరాంబ నగర్‌లో వెలసిన భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామి ఆలయ 16వ వార్షికోత్సవానికి ఏర్పాట్లు చేసినట్లు ఆలయ నిర్వాహకుడు భక్తులకు, ప్రజలకు తెలియజేశారు. శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రీ అవధూత వెంకట సుబ్బారెడ్డి నాయన ఆశీస్సులతో ఈనెల 16వ తేదీన భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వార్షికోత్సవం ప్రారంభమై 18 తేది వరకు ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు 108 మంది దంపతుల చేత హోమం ఉంటుందన్నారు. సాయంత్రం 5 గంటల నుండి ఏలూరు, ముందూరు గ్రామం నివాసులైన శ్రీ యాజ్ఞవల్క్య రాజాశ్రమ పీఠాధిపతులు, భారతీయ ధర్మ పరిషత్ సంస్థాపకులు పూజపాద శ్రీ కృష్ణచరణానంద భారతీ స్వామి అభినవ వివేకానంద, బ్రహ్మచారిణి విరాజ చైతన్య మాతాజి కడప జిల్లా అమ్మాయమ్మ ఆశ్రమ స్వామీజీ పూజ్యపాద సుధీరానంద సరస్వతి స్వామీజీల ఆధ్యాత్మిక ఉపన్యాసాలు ఉంటాయన్నారు. ఆఖరి రోజు మహాపూర్ణాహుతి ఉంటుందని దాతలు 9985619651కు ఫోన్ పే చేయాలని కోరారు.

సైబర్ నేరగాళ్లు పొంచిఉన్నారు..

విశాలాంధ్ర-గుంతకల్లు: గుంతకల్ మండల ప్రజలు సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని అనంతపురం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గుంతకల్ పట్టణంలో సిఐలు బి. మనోహర్ ఏపీ మస్తాన్ ఆధ్వర్యంలో గుంతకల్ పోలీస్ స్టేషన్లో సైబర్ క్రైమ్ పై లు అవగాహన కార్యక్రమం చేపట్టారు సైబర్ నేరాలు పట్ల ప్రజల ప్రముత్తంగా ఉండాలని ఈజీ మనీ ఆశ చూపి సైబర్ నేరగాళ్లో అకౌంట్లో ఉన్న డబ్బుల్ని మోసాలతో సహా చేస్తారని ప్రజలు సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సీలు మైక్ ద్వారా ప్రజలకు సూచించారు. ఎస్సై కొండయ్య పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

సైబర్ సురక్షపై ప్రచారం

విశాలాంధ్ర-యాడికి: ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయం వద్ద శనివారం సైబర్ సురక్ష అవేర్నెస్ ప్రోగ్రాం టామ్ టామ్‌లో భాగంగా 2 ఆటోలకు సైబర్ సురక్ష బ్యానర్లను కట్టి అక్కడ ప్రజలను గుమికట్టి శనివారం సీఐ ఈరన్న అవగాహన కల్పించారు. సైబర్ నేరగాళ్లు పొంచి ఉన్నారని, చాలా జాగ్రత్తగా డబ్బు లావాదేవీలు జరపాలని, తెలియని మెయిల్స్ ఓపన్ చేయరాదని తెలిపారు.

రోడ్డు భద్రత పోటీల్లో ప్రతిభ..

విశాలాంధ్ర-కణేకల్లు : కనేకల్ గ్రామంలోని జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని మోకా ఆఫ్రిన్ అనంతపురం జిల్లాలోని ఫిబ్రవరి 15వ తేదీన అనంతపురం జిల్లా స్థాయిలో నిర్వహించిన రోడ్డు భద్రత అనే అంశం కాంపిటీషన్లో రైటింగ్ ప్రోగ్రామ్ పోటీలో పాల్గొన్న కనేకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఫస్ట్ ఇయర్ ఎంపీసీకి చెందిన మోకా ఆఫ్రిన్ అమ్మాయికి త్రుతీయ మూడవ బహుమతిని కలెక్టర్ జిల్లా అధికారుల చేత అవార్డు, సర్టిఫికెటు అందుకున్నారని తెలిపారు. ఈ అవార్డు అందుకున్న సందర్భంలో కనేకల్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ ఆంజనేయులు ఈ అవార్డును అందుకున్న సందర్భంగా ఆనందం వ్యక్తం చేశారు. ఈ గౌరవం మన కనేకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందినదని తెలిపారు. మోక, ఆఫ్రిన్‌ను విద్యార్థిని కళాశాల అధ్యాపకు బృందం వారు తోటి విద్యార్థులు అందరు కలిసి అభినందించారు.

పరిశుభ్రతే మనందరి లక్ష్యం : కలెక్టర్

వంకరాజుకాలవలో స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర

విశాలాంధ్ర-పామిడి: స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం కింద మన ఇళ్లు, రోడ్లు, దుకాణాలు, కార్యాలయాలు అన్ని పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం పామిడి మండలంలోని వంకరాజుకాలవ గ్రామంలో ఉన్న సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్‌ను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేశారు. తదనంతరం ఆయుష్మాన్ భారత్ హెల్త్ వెల్నెస్ సెంటర్‌ని పరిశీలించి "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం కింద కలెక్టర్, ఆయా శాఖల జిల్లా అధికారులు చెత్త తొలగించారు. ఆ తర్వాత గ్రామంలోని ఆయుష్మాన్ భారత్ హెల్త్ వెల్నెస్ సెంటర్ నుంచి నుంచి శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయం వరకు ఆరు బయట చెత్త వేయరాదని నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద సమావేశం ఏర్పాటు చేసి తడి, పొడి చెత్త వేరుచేసే విధానాన్ని ప్రత్యక్షంగా ప్రజలకు అవగాహన కలిగేలా చేసి చూపించారు. కలెక్టర్ మాట్లాడుతూ అనంతరం జిల్లాలో చూసిన వాటిలో వంకరాజుకాలవ గ్రామంలో ఉన్న సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్ చాలా బాగుందని, పేర్కొన్నారు. ఆలయాలు, చర్చి, మసీదులలో చెత్త ఉండదని, అది పరిశుభ్రంగా ఉంటాయని, అలాగే మన ఇళ్లు, రోడ్లు, దుకాణాలు, కార్యాలయాలు అన్ని చోట్ల పరిశుభ్రత చర్యలు చేపట్టి శుభ్రంగా పెట్టుకోవాలన్నారు. ఆరోగ్యంపరంగా మనమంతా పరిశుభ్రంగా ఉండడం ఎంతో ముఖ్యమైన దన్నారు. సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్‌లో చెత్తను సంపదగా మార్చేందుకు ప్రభుత్వం క్లాత్ మిత్రులను ఏర్పాటు చేసిందని, అక్కడ ఎరువులను తయారు చేసి పొలాల్లో వేసుకోవచ్చన్నారు. ఉపాధి హామీ పథకం కింద ఇంకుడు గుంత, సామూహిక ఇంకుడు గుంతలను కూడా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రామంలో చెత్త వృధా కాకుండా సంపద తయారు చేసేలా చూసుకోవాలని ఇందులో మహిళల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమైనదని పేర్కొన్నారు. అనంతరం క్లాత్ మిత్రులను కలెక్టర్ సన్మానించారు. ధర్మవరానికి చెందిన సాయి కిరణ్ వంకరాజుకాలవ కాలువ వద్దనున్న 1.95 సెంట్ల పొలానికి సంబంధించి చేసుకున్న దరఖాస్తు విషయమై క్షేత్రస్థాయిలో పొలాన్ని పరిశీలించారు. మూడు రోజుల్లోపు దరఖాస్తుదారుడి వెబ్ ల్యాండ్ సవరణపై తగిన చర్యలు తీసుకుని పరిష్కరించాలని ఆర్డీఓని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు ఆర్డీఓ ఎబివిఎస్పి శ్రీనివాస్, డ్వామా పిడి సలీమ్ భాష, డిపిఓ నాగరాజు నాయుడు, జిల్లా పరిషత్ సీఈవో రామచంద్రారెడ్డి, డిఎల్డివో విజయలక్ష్మి, తహసిల్దార్ ఉషారాణి, ఎంపీడీవో తేజోష్ణ, సర్పంచ్ లక్ష్మీదేవి, ఎంపీటీసీ సువర్ణ, తదితరులు పాల్గొన్నారు.

నేను కూడా రైతు బిడ్డనే

విశాలాంధ్ర -అనంతపురం అర్బన్: కరవు ప్రాంతమైన అనంతపురం జిల్లాను హార్టికల్చర్ హబ్‌గా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం నగరంలో ఆకాశవాణి రైతు దినోత్సవం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జి కలెక్టర్ వినోద్ కుమార్‌తో పాటు జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, జిల్లా అధికారులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ముందుగా నగరంలోని తెలుగు తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అక్కడ నుంచి ఎద్దుల బండ్లపై కలెక్టర్ తో పాటు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ జడ్పీ కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన స్టాల్స్ ను ఆయన పరిశీలించారు. జడ్పీ సమావేశ మందిరంలో ఉత్తమ రైతులకు సన్మానం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆకాశవాణి రైతులకు ఎంతగానో ఉపయోగపడుతోందన్నారు. నేను కూడా ఒక రైతు బిడ్డనేనని ఒక సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చి ఎమ్మెల్యేనయ్యానన్నారు. ఇప్పుడు ఆదర్శ రైతులకు సన్మానం చేయడం తన అదృష్టమన్నారు. గత ప్రభుత్వంలో రైతులు చాలా ఇబ్బందులు పడ్డారని ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాకనే రైతులు సంక్షేమం చూస్తున్నారన్నారు. రైతులకు వ్యవసాయం లాభసాటిగా మార్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ముఖ్యంగా అనంతపురం జిల్లా రైతాంగం అంటే ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకమైన అభిమానం అన్నారు. జిల్లాలో పండ్లతోటల పెంపకాన్ని ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. ఇందు కోసం డ్రిప్, స్ప్రింక్లర్ల విధానాన్ని గతంలో తీసుకొచ్చారని ఇది ఇప్పుడు రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. గత ప్రభుత్వంలో డ్రిప్పు, స్ప్రింక్లర్లు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. 2014 నుంచి 19 మధ్యకాలంలో పెద్ద ఎత్తున మార్కెట్ యార్డులు నిర్మించామని, అలాగే డ్రిప్పు, స్ప్రింక్లర్లు కూడా అడిగిన ప్రతి రైతుకు అందించమన్నారు. వైసిపి హయాంలో దీనిని పూర్తిగా పట్టించుకోలేదన్నారు. కార్యక్రమంలో అనంతపురం ప్రభుత్వా సుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారం, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పిఎల్ఎన్ మూర్తి, రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, నాయకులు నెట్టెం బాలకృష్ణ పాల్గొన్నారు.

దొంగను పట్టుకోబోయి బీఎస్ఎఫ్ జవాను దుర్మరణం

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: అనంతపురం జిల్లా బ్రహ్మ సముద్రానికి చెందిన బీఎస్ఎఫ్ జవాను లక్ష్మన్న (33) ఢిల్లీలో రైలు ఢీకొని శనివారం మృతి చెందారు. జమ్ముకశ్మీర్‌కు విధుల నిమిత్తం భార్య, పిల్లలతో వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఢిల్లీ స్టేషన్‌కు

రైలులో వస్తుండగా భార్య మెడలోని బంగారు గొలుసు దొంగ లాక్కెలుతుండగా అతన్ని వెంబ డిస్తున్న జవాను రైలు నుంచి దూకే ప్రయత్నంలో పక్క పట్టాలపై పడ్డారు. పక్కన పట్టాలపై వస్తున్న మరో రైలు ఢీకొనడంతో లక్ష్మన్న అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిసింది. భార్య ఫిర్యాదు అందుకుని ఢిల్లీ పోలీసులు కేసు నమోదు చేశారు.

పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో స్వచ్ఛ్ దివస్

విశాలాంధ్ర-అనంతపురం క్రైం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ మూడవ శనివారం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వచ్ఛ్ ఆంధ్ర-స్వచ్ఛ్ దివస్" కార్యక్రమాన్ని ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు శనివారం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో నిర్వహించారు. ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏ.ఆర్ పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని పరిసరాలను పరిశుభ్రం చేశారు. పారలు, గుణపం చేతపట్టి పిచ్చి మొక్కలను తొలగించారు. చిన్నచిన్న గుంతలు పూడ్చారు. అనంతరం ...ఆంధ్రప్రదేశ్‌ను పరిశుభ్రపరచడంలో సహాయ పడుతుందని నమ్ముతూ నేటి నుండి నాతోటి వారికి స్వచ్ఛతపై అవగాహన కల్పించడానికి ప్రయత్నం చేస్తామని ఆంధ్రప్రదేశ్ ను స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్‌గా చేసేందుకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

రాయదుర్గంలో ..

విశాలాంధ్ర-రాయదుర్గం : స్థానిక కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈరోజు స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా" ఆర్ రఘురామమూర్తి మాట్లాడుతూ, మనం గత నెల ప్రారంభించిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం కొనసాగిం పుగా ప్రతి నెల మూడవ శనివారం ఉన్నత విద్యాశాఖ ఆదేశించిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను చేయాల్సి ఉందని మన కళాశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలని గ్రామాల్లో ఇంటి పరిసరాల్లో పరిశుభ్రతను పాటిం చాలని అప్పుడే ఆరోగ్యాంధ్రప్రదేశ్ని సృష్టించగలమని అన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు అధ్యాపకులు డా" లక్ష్మీనారాయణ, బాబు, జిసివి ప్రసాద్, దేవదాస్, ఉమర్ షరీఫ్, విజయ్ కుమార్, చంద్రశేఖర్, పాండురంగ, వినోద్ మల్లికార్జున, లీలావతి స్వచ్ఛ ఆంధ్ర కోఆర్డినేటర్ డి.నారాయణ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు కోదండరాములు, దొడ నాగప్ప ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

శింగనమలలో ..

విశాలాంధ్ర-శింగనమల: మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారంస్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీ కార్మికులు పాఠశాల ఆవరణమంతా శుభ్రం చేశారు,ఈ కార్యక్రమంలో ఎంఈఓ నరసింహ రాజు, ఎంపీడీవో కార్యా లయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది,ఎంఆర్పీ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిబ్బంది, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మధ్య తరగతి యూనియన్ సభ్యత్వ రుసుము రామకృష్ణకు అందజేత

విశాలాంధ్ర బ్యూరో అనంతపురం: అనంతపురం జిల్లా మధ్యతరగతి ఉద్యోగాల యూనియన్ సిపిఐ సభ్యత్వ రుసుము మొదటి విడతగా రూ.10 వేలను శనివారం ఆ సంఘం జిల్లా కన్వీనర్ డాక్టర్ కె.చెన్నకేశవులు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణకు అందజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ గతంలో సిపిఐకి అనుబంధంగా మధ్య తరగతి ఉద్యోగ సంఘం పార్టీకి ఎన్నుదన్నుగా నిలిచేదని.. ప్రస్తుత సంఘం పూర్వ వైభవాన్ని తేవాలని, గత రెండు సంవత్సరాలుగా పలు విడుతలగా సభ్యత్వ రుసుమును అంద చేయడాన్ని రామకృష్ణ అభినందించారు. సభ్యత్వ కార్డులను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ ఆ సంఘం సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్,శ్రీ సత్య సాయి జిల్లా సిపిఐ కార్యదర్శి వేమయ్య యాదవ్, అనంతపురం సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సి. మల్లికార్జున,ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జె.రాజారెడ్డి, అనంతపురం నగర సిపిఐ కార్యదర్శి ఎన్.శ్రీరాములు పాల్గొన్నారు.

సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండండి..

ప్రజలకు ఎస్పీ జగదీష్ సూచన

విశాలాంధ్ర-అనంతపురం క్రైం: జిల్లాలోని ప్రజలు సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండి తమను తాము కాపాడుకోవాలని ఎస్పీ జగదీష్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాలపై మన భద్రత... మన బాధ్యత లో భాగంగా జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఈనెల 13వ తేదీన 3 డిజిటల్ వాహనాలు ప్రారంభించి సైబర్ మోసాలు ఎలా జరుగుతాయి, వాటికి అడ్డుకట్ట వేయాలంటే ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలో సూచించే వీడియోలను డిస్ప్లే చేస్తూ ప్రజలను చైతన్యం చేస్తున్నామన్నారు. అనంతపురంలో నిన్న, మొన్న సుమారు 10 వేల మంది ఆడియన్స్‌కు రీచ్ అయ్యేలా ఈ వాహనాలు పంపి సైబర్ నేరాలపై అవగాహన చేశామన్నారు. తాజాగా... పబ్లిక్ రీడ్రస్సెల్ సిస్టం ఆటోలలో ఉంచి గ్రామాలు, మండల కేంద్రాలు, మున్సి పట్టణాలలో తిప్పి సైబర్ నేరాల పట్ల ప్రజలను చైతన్యం చేస్తున్నామని చెప్పారు. సాధారణ నేరాలలో పోయే సొత్తుల విలువ కంటే అధిక రెట్లు సైబర్ నేరాల్లో జరుగుతున్నదన్నారు. దురాశ వల్లే ఈ నేరాలు చోటుచేసుకుంటున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి, డీఎస్పీ వి.శ్రీనివాసరావు, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, సి.ఐలు ధరణీకిశోర్, రాజేంద్రనాథ్ యాదవ్, శ్రీకాంత్ యాదవ్, శాంతిలాల్, కనుమూరి సాయినాథ్ , శేఖర్, రఘు ప్రసాద్, ఆర్ఐ రాముడు, తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలి

సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్

విశాలాంధ్ర-తాడిపత్రి: అర్హులైన ప్రతి నిరుపేదకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారము పట్టణంలోని సుంకలమ్మ పాలెం కాలనీలో రజక వృత్తిదారుల సమైక్య సంఘం కార్యదర్శి సాలవేముల సూరి ఆధ్వర్యంలో పేదలకు ఇంటి స్థలాల మంజూరు కోసం అర్జీల స్వీకరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారిన నిరుపేదలకు ఇంటి స్థలాలు పంపిణీ చేయడంలో విఫలమైతున్నాయన్నారు. ఎందుకంటే గతంలో ఏ ప్రభుత్వం వచ్చిన ఇంటి స్థలాల మంజూరు చేస్తాయి. కానీ అర్హులకు కాకుండా అనర్హులకు ఇంటి స్థలాలు పంపిణీ చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే అనర్హులకే ఇంటి స్థలాలు ఎక్కువ పంపిణీ చేసినట్లు దాఖలాలు ఉన్నాయి. కావున కూటమి ప్రభుత్వం ప్రతి పేదవానికి పట్టణాలలో రెండు సెంట్లు స్థలం మంజూరు చేస్తామని ఎన్నికలలో హామీ ఇచ్చారు. దానికి అనుగుణంగా జనవరి నెలలో మంత్రివర్గ సమావేశంలో పేదలకు ఇంటి స్థలాలు పంపిణీ చేస్తామని నిర్ణయం తీసుకున్నారు. దీన్ని సిపిఐ పార్టీ తరఫున స్వాగతిస్తున్నాం.. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం పేదలకు ఇంటి స్థలాలు పంపిణీలో ఎలాంటి కార్యాచరణ చేపట్టకపోవడం ప్రజలను మోసం చేసినట్లేనన్నారు. ఇప్పటికైనా అధికారులు, కూటమి ప్రభుత్వం అర్హులైన ప్రతి పేదవానికి ఇంత స్థలం పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు శ్రీనివాస యాదవ్, వెంకటరమణ పాల్గొన్నారు.

బాలికల రక్షణను అందరూ బాధ్యతగా భావించాలి

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: బాలికల రక్షణను అందరూ బాధ్యతగా భావించాలని చైల్డ్ లైఫ్ లైన్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ కృష్ణమాచారి, కణేకల్లు ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ లక్ష్మిప్రసన్న, బొమ్మనహాల్. కెజీబీవీ ప్రిన్సిపల్ కమలమ్మ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని కేజీబివి ఉద్దేహాల్, దర్గాహొన్నూరు, గోవిందవాడ గ్రామాల్లో జిల్లా పరిషత్ హైస్కూల్‌లలో మిషన్ శక్తి కిషోరి వికాసం2 భాగంగా కౌమార దశలో ఉన్న బాలికలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. స్వీయ రక్షణ పై శిక్షణ నేర్చుకుని బాలికలు ఉన్నత శిఖరాలను అవరోహించాలని ఉద్దేశంతో కలెక్టర్ వినోద్ కుమార్ ఈ కార్యక్రమాన్ని మన జిల్లాలో నిర్వహిస్తున్నారని తెలిపారు. బాలికలు బలమైనవారిగా ఎదగాలని ప్రిన్సిపల్ కమలమ్మ అన్నారు. కరాటే చేయించి చూపించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీప్రసన్న సూపర్వైజర్లు శాంతకుమారి, ఈశ్వరమ్మ, అంజనమ్మ, కరాటే మాస్టర్ కృష్ణ పాల్గొన్నారు.

వృద్ధురాలి హత్యకేసును ఛేదించిన పోలీసులు

విశాలాంధ్ర-అనంతపురం క్రైం: అనంతపురం నాల్గవ పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలోని టీచర్స్ కాలనీలో పొమ్మల సావిత్రి (63) తన సొంత ఇంటిలో ఒంటరిగా నివసిస్తోంది. మృతురాలి భర్త అటవీ శాఖలో పని చేస్తూ ఇదివరకే చనిపోయాడు. ఈమెకు ఇద్దరు కొడుకులు, కూతురు పెళ్లిళు అయ్యి వేరుగా ఉంటున్నారు. ఈమెతన భర్త ద్వారా వచ్చే పెన్షన్‌తో జీవితం గడుపుతోంది. జనవరి 6న తేదీ తన సొంత ఇంటిలో ఈమె హత్యకు గురయ్యింది. గుర్తు తెలియని వ్యక్తులు పొమ్మల సావిత్రిని పదునైన ఆయుధంతో గొంతు కోసి చంపేసిన ఆనవాళ్లు ఉండటంతో పాటు ఆమె మెడలో ఉండాల్సిన రెండు బంగారు చైన్లు ఆమె సెల్‌ఫోన్ కనిపించ లేదు. అయితే ఆమె ఒంటిపై వున్న బంగారు గాజులు, చెవి కమ్మలు, ఉంగరాలు, వెండి కాళ్ల పట్టీలు, ఇంట్లోని వస్తువులు యధావిధిగా వున్నాయి. ఈమె కొడుకు విజయ్‌కుమార్ ఫిర్యాదు మేరకు అనంతపురం 4వ పట్టణ పోలీసులు 3 ప్రత్యేక బృందాలుగా ఏర్పడి దర్యాప్తు ప్రారంభించారు. ఒంటరిగా జీవిస్తున్న వృద్ధురాలు హత్యను ఎస్పీ పి.జగదీష్ తీవ్రంగా పరిగణించారు. నేర స్థలంలో క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్‌ల ద్వారా ఆధారాలు సేకరించారు. సిసికెమేరాల ఫుటేజీలను పరిశీలించారు. హత్యకు పాల్పడిన నిందితుడు షేక్ అన్సర్ వెల్డింగ్ పనులు చేస్తూ జీవించేవాడు. ఇతనికి తాగుడు, వ్యభిచారం, తదితర చెడు వ్యసనాలు ఉండటంతో వెల్డింగ్ పనులు మానేసి వ్యసనాలు తీర్చుకునేం దుకు అప్పులు చేశాడు. ఈక్రమంలో టీచర్స్ కాలనీలో ఉన్న పొమ్మల సావిత్రి ఇంటికి గత నెల 6 వ తేదీ మధ్యహ్నం వెళ్లాడు. ఆ ఇంటికి టోటల్ బోర్డు ఉందని... తనకు ఆ ఇంటిని బాడుగ ఇవ్వాలని కోరుతూనే తాగేందుకు నీళ్లు అడిగాడు. ఈమె తాగేనీళ్లు ఇచ్చే పనిలో నిమగ్నమై ఉండగా అదే అదునుగా భావించి తన వెంట తెచ్చుకున్న స్టిక్కర్ బ్లేడ్‌తో గొంతు కోసి హత్య చేశాడు. ఆమె మెడలో ధరించిన బంగారు చైను, పగడాల బంగారు చైను రెడ్‌మీ సెల్ ఫోను తీసుకుని పరారయ్యాడు. నిందితుడు విచారణలో వెల్లడించాడు. నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. కేసు చేదించిన పోలీసులను ఎస్పీ అభినందించారు.

ఉత్తమ పరిశోధన పత్రాల ఆవిష్కరణ

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ: జేఎన్టీయూ ఇంజనీరింగ్ మెకానికల్ విభాగ అధిపతి డా కే.కళ్యాణి రాధ, డా.బి.ఓం ప్రకాష్ (అసిస్టెంట్ ప్రొఫెసర్) లు నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ రూర్ కెలా జాతీయ సదస్సులో ఒక సోలార్ - పవర్డ్ రాకర్ బోగల్ మైన్ డిటెక్షన్ వెహికల్ డిజైన్, మిలిటరీ పరిశోధన పత్రాన్ని ఆవిష్కరించినందుకు ఉత్తమ అవార్డు, సర్టిఫికెటు కైవసం చేసుకున్నారు. జాతీయస్థాయిలో జేఎన్టీయూ ఇంజనీరింగ్ (అనంతపురం) విశ్వవిద్యాలయం కీర్తిని ఇనుమడింపజేసినందుకు కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య పి.చెన్నారెడ్డి శనివారం అధ్యాపకులను అభినందించారు

పీవీకేకే ఐటీలో వర్క్‌షాప్ విజయవంతం

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: అనంతపురంలోని పీవీకెకే ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (సిఎస్ఈ) విభాగం మరియు సిఎస్‌జి విభాగాలు సంయుక్తంగా ఫుల్ స్టాక్ డెవలప్‌మెంట్ మరియు ఎంబెడెడ్ సిస్టమ్స్‌పై రెండు రోజుల వర్క్‌షాప్‌ను 14, 15 తేదీలలో విజయవంతం గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, పరిశ్రమ నిపుణులు పాల్గొని, ఆధునిక సాంకేతికతలపై అవగాహన పెంచుకున్నారు. ఫుల్ స్టాక్ డెవలప్‌మెంట్ లో ఫ్రంట్-ఎండ్, బ్యాక్-ఎండ్ డెవలప్‌మెంట్, డేటాబేస్ మేనేజ్‌మెంట్, ఏపిఐ డిజైన్ వంటి అంశాలపై నిపుణుల ఉపన్యాసాలు జరిగాయి. అలాగే ఎంబెడెడ్ సిస్టమ్స్ లో మైక్రోకంట్రోలర్లు, సెన్సార్లు, ఆక్చుయేటర్లు, ఐఓటి, రియల్-టైమ్ సిస్టమ్స్, ఫర్మ్‌వేర్ ఇంజినీరింగ్ వంటి అంశాలపై ప్రాక్టికల్ ట్రైనింగ్ అందించారు. ఈ కార్యక్రమాన్ని సిఎస్ఈ విభాగాధిపతి డా.దిలీప్ వెంకట కుమార్, ఎం.ధరణికుమార్, డా.వీణాలు సమర్థంగా నిర్వహించారు. కళాశాల చైర్మన్ డా.పల్లె కిషోర్, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డా. బండి రమేష్ బాబు, ఏ ఓ డా.మనోహర్ రెడ్డి విద్యార్థులను అభినందించారు.

రేపు కేంద్ర బడ్జెట్‌పై వామపక్షాల నిరసన ర్యాలీ

విశాలాంధ్ర-పామిడి: బీజేపీ ఆధ్వర్యంలోని కేంద్ర కూటమి ప్రభుత్వం విడుదల చేసిన బడ్జెట్ దేశాభివృద్ధికి సంక్షేమానికి విరుద్ధంగా ఉందని .. అందుకు వ్యతిరేకంగా సోమవారం నిరసన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు సిపిఐ సిపిఎం సిపిఐ (ఎంఎల్) నాయకులు కె.రహీం, అనిమిరెడ్డి,గజ్జెల దస్తగిరి తెలిపారు.

స్థానిక సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో సుదీర్ఘంగా చర్చలు జరిపి ఆర్టీసీ బస్టాండు నుంచి బిసిసి రోడ్డు గుండా అంబేద్కరు సర్కిలు వరకు నిరసన ర్యాలీ నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ సంక్షేమం అభివృద్ధి గుంచి డబ్బాలు చెప్పుకుంటూ కాలం వెళ్ళ బుచ్చుతూ.. పబ్బం గడుపుతున్నాయని, నిత్యావసర వస్తువులు సరుకుల ధరలు ఆకాశాన్ని తాకుతున్నా పట్టించుకునే దిక్కు లేదన్నారు.

విద్యుత్ చార్జీలు పేద, బడుగు బలహీన వర్గాలకు కడుభారంగా మారాయని, కబ్జాకు గురైన ప్రభుత్వ స్థలాలు స్వాధీనం చేసుకోక గాలికి వదిలేశారన్నారు. అభివృద్ధి పేరుతో నాసిరకం పనులు చేస్తున్నారని ఇలా చెప్పుకుంటూ పోతే బోలెడన్ని ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో రహీం అనిమిరెడ్డి గజ్జెల దస్తగిరి మల్లేష్ ఓబయ్య, లక్ష్మినారాయణరెడ్డి, ముత్యాలు శంకర్,బాబయ్య, తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు సక్రమంగా పంపిణీ చేయండి

విశాలాంధ్ర-శెట్టూరు: గ్రామీణ పేదప్రజలకు ప్రభుత్వ అందిస్తున్న నిత్యవసరాలు సరుకులు సక్రమంగా పంపిణీ చేయాలని ఆర్డీవో వసంత బాబు సూచించారు. శనివారం మండల పరిధిలో బొచ్చుపల్లి గ్రామంలో ఎండిఎం వాహనాన్ని ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతినెల క్రమం తప్పకుండా సరైన సమయానికి లబ్ధిదారులకు సరుకులను సరఫరా చేయాలని సూచించారు. అదేవిధంగా ఎండియు వాహనం ద్వారా ప్రతి ఒక్కరికి ఇంటి దగ్గరికి వెళ్లి అందించాలని తెలిపారు. డీలర్ ఎక్కడ కూడా ప్రజలకు ఇబ్బంది లేకుండా తూకాలల్లో ఎలాంటి అవకతవక లు లేకుండా సక్రమంగా అందించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొని రావాలని డీలర్లకు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిప్యూటీ తాహాసిల్దార్ దుర్గ ప్రసాద్, వీఆర్ఓ గంగన్న, డీలర్లు లబ్ధిదారులు పాల్గొన్నారు.

పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 3 సెంట్లు స్థలం కేటాయించాలి

పక్కాగృహాలు ప్రభుత్వమే నిర్మించాలి
సిపిఐ నియోజవర్గ కార్యదర్శి మధు

విశాలాంధ్ర-ధర్మవరం: నియోజకవర్గంలోని పేదలకు గ్రామాలలో 3 సెంట్లు, గ్రామాలలో 2 సెంట్లు స్థలాలు ఇవ్వాలని సిపిఐ ధర్మవరంనియోజకవర్గం కార్యదర్శి ముసుగు మధు తెలిపారు. స్థానిక ఎన్జీవోస్‌లో సిపిఐ ధర్మవరం టౌన్, రూరల్ మండల శాఖా కార్యదర్శుల, సమావేశం నిర్వహించారు. సిపిఐ పట్టణ కార్యదర్శి రవి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్ నారాయణ, యువజన సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి రాజా, మహిళా సమైక్య అధ్యక్ష కార్యదర్శులు లలితమ్మ ,లింగమ్మ, భవాని, నారాయణమ్మ, సిపిఐ పట్టణ నాయకులు శ్రీధర్, ఆదెప్ప, రంగయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి మధు మాట్లాడుతూ పట్టణంలో 40 వార్డుల్లో, గ్రామాలలో చాలామంది పేదలు స్థలాలు లేక ఇంటి నిర్మాణానికి లబ్ధిదారుల దగ్గర నగదు లేక ప్రభుత్వంఇచ్చేనగదు మెత్తము సరిపోక, అనేక ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని తెలిపారు. ప్రభుత్వ యంత్రాంగం క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి లబ్ధిదారులకు గ్రామాలలో 3 సెంట్లు పట్టణాలలో 2 సెంట్లు ప్రకారం కాపురాలకు అను గుణంగా ఉండే స్థలాలను ఇవ్వాలన్నారు. గృహ నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తూ కంకర, సిమెంట్ ,ఇనుము వస్తువులను ఉచితంగా అందించాలని సిపిఐ ద్వారా డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. సమస్యలు పరిష్కరించే అయేంతవరకు, పోరాటాలు ఆగవని తెలిపారు.

సమన్వయంతో పుట్టపర్తి మున్సిపాలిటీని అగ్రస్థానంలో నిలుపుదాం

- పల్లె సింధూర రెడ్డి ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పుట్టపర్తి : మున్సిపాలిటీని అభివృద్ధి చేసి రాష్ట్రంలో అగ్రగామిగా నిలుపుదామని ఎమ్మెల్యే సింధూర రెడ్డి పేర్కొన్నారు. శనివారం మున్సిపాలిటీ అత్యవసర సమావేశం చైర్మన్ ఓబుళపతి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ, వచ్చే నవంబర్ 23న సత్యసాయి శత జయంతి ఉత్సవాలకు సుమారు 10 లక్షల మంది దేశ విదేశీ నుంచి భక్తులు వస్తున్నారన్నారు. మున్సిపాలిటీ అధికారుల పాలకవర్గం పాత్ర చాలా కీలకంగా ఉంటుందన్నారు. ప్రపంచ ఆధ్యాత్మిక పుట్టపర్తిలో నిర్వహించే ఆ ఉత్సవాలకు ఎలాంటి పొరపాట్లు లేకుండా ముఖ్యంగా త్రాగునీరు, సీసీ రహదారులు, వీధి దీపాల ఏర్పాటు చిత్రావతి నది పరివాహక సుందరీకరణ పనులు 11చోట్ల ఆర్చీలు విగ్రహాల ఏర్పాటు, స్నానాల గదులు ఏర్పాటు, పారిశుధ్యం తదితర పనులు చేపట్టాలన్నారు. పుట్టపర్తిని పర్యాటక కేంద్రంగా మలచడానికి నిధులు ఎంతవరకు అవసరమో ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించారు. కోవెల గుట్టపల్లి, బీడుపల్లి, గోకులం తదితర ప్రాంతాల్లో వీధిలైట్లు, నీటి సమస్య, పారిశుద్ధ్య నిర్మూలనలో అధికారులు చర్యలు తీసుకోలేదని కౌన్సిలర్లు సూర్య గౌడ్, రత్నప్ప చౌదరి, జయప్ప తదితరులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. దీంతో ఎమ్మెల్యే కమిషనర్ ప్రహల్లాద, ఏఈ స్వాతి, శానిటరీ ఇన్స్పెక్టర్ శివయ్యను ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. పన్నుల బకాయిలు సుమారు 10 కోట్లు పేరుకు పోయాయని, అధికారులు తెలపడంతో ఎందుకు వసూలు చేయడం లేదని ప్రశ్నించారు. అలాగే పట్టణంలో అక్రమ కట్టడాలను నియంత్రించడంలో విఫలం అవుతున్నారని అసహనం వ్యక్తం చేశారు. కర్ణాటక నాగేపల్లి నుంచి సాయి నగర్ మీదుగా వెస్ట్ గేట్ వరకు రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని, బ్రాహ్మణపల్లి తండా కేఎన్ పల్లి రహదారులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. గతంలో డస్ట్ బిన్నులకు 18 లక్షలు మంజూరు అయితే ఒక్కటి కూడా లేవని రత్నప్ప చౌదరి ధ్వజమెత్తారు.

ధర్మవరం పట్టణ పరిశుభ్రతే మా ధ్యేయం...

మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణ పరిశుభ్రతే మా ధ్యేయమని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. శనివారం పట్టణంలోని పలుచోట్ల ఇంటింటికి చెత్త సేకరణ పై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి మూడవ శనివారం పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా శానిటరీ ఇన్స్పెక్టర్లు తీసుకోవాలన్నారు. ఏ వార్డులోనైనా చెత్త సేకరణ జరగలేదన్న సమాచారం అందితే సచివాలయ ఉద్యోగులతో పాటు శానిటరీ ఇన్స్పెక్టర్లపై తగు చర్యలను తీసుకుంటామని హెచ్చరించారు. తదుపరి సిద్దయ్యగుట్ట వద్దగల అన్న క్యాంటీన్‌ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ భోజనం చేస్తున్న ప్రజలతో నేరుగా మాట్లాడి భోజనం రుచి, నాణ్యత ఎలా ఉంది అని అడిగి తెలుసు కున్నారు. నాణ్యమైన భోజనాన్ని అన్నా క్యాంటీన్ సిబ్బంది తప్పక పంపిణీ చేయాలని, ఎక్కడ ఎటువంటి ఫిర్యాదులు అందరాదన్నారు. ప్రతిరోజు పట్టణంలో ఉన్న రెండు క్యాంటీన్లలో ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం 350 మందికి పైగా పేదలు భోజనం చేయడం నిజంగా సంతో షదాయకమని తెలిపారు. శానిటరీ ఇన్స్పెక్టర్లు సామ్సంగ్, కేశవ, సచివాలయ సిబ్బంది శానిటరీ, కార్యదర్శులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత..

విశాలాంధ్ర-ధర్మవరం : స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల నందు మొదటగా విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేసి, కరస్పాండెంట్ భాస్కర్ రెడ్డి, డైరెక్టర్ బాలం లక్ష్మీనారాయణ రెడ్డి, ప్రిన్సిపల్ కరణం హర్ష వర్ధన్ అధ్యక్షతన, అధ్యాపకులు , విద్యార్థుల బృందం కలిసి స్వచ్ఛ్ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించడం జరిగింది అని వారు తెలిపారు. సమావేశంలో మాట్లాడుతూ ఈ స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని ప్రతినెల మూడవ శనివారంలో నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలను జారి చేసిందని ప్రిన్సిపల్ పేర్కొన్నారు. కరస్పాండెంట్ భాస్కర్ రెడ్డి, డైరెక్టర్ బాలం లక్ష్మీనారాయణ రెడ్డి, పర్యావరణం పరిశుభ్రత గురించి, విద్యార్థులకు, సమాజం,ప్రజలు,ప్రకృతి పర్యావరణం, వ్యర్థాల,పునరుత్పాదక శక్తి, పట్టణీకరణ , అడవులు, చెట్ల పెంపకం తదితర వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఆ తర్వాత జరిగిన క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి రమేష్, విద్యార్థులు మరియు అధ్యాపకులు అందరూ పాల్గొని కళాశాల ఆవరణంలో ఉన్న చెత్తను తొలగించి, చెట్లకు పాదులు చేసి నీరు పట్టారు.

ఉపాధ్యాయుల పరిసరాలు పరిశుభ్రతపై పాఠాలు బోధించాలి

కలెక్టర్ చేతన్

విశాలాంధ్ర-పుట్టపర్తి: ఉపాధ్యాయులు విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రతపై పాఠాలు బోధించాలని కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని పెడపల్లి ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన స్వయంగా పలుకు పారా చేత పట్టుకుని గోతి తవ్వి మొక్కను నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలో న్యూట్రిన్ గార్డెన్, వంటగది,స్టోర్ రూమ్, కోడిగుడ్లను, ప్రహరీ గోడను పాఠశాల గదులను పరిశీలించడం జరిగిందన్నారు. వంట గదిలో కోడిగుడ్ల సైజు పరిశీలించి నాణ్యమైన గుడ్లు ఇస్తున్నారా అని మధ్యాహ్నం భోజనం నిర్వాహకులను ఆరా తీశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం,రక్షిత నీటిని అందజేయాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. అనంతరం పాఠశాల ఆవరణలో దీర్ఘకాలికంగా పేరుకుపోయిన చెత్తను పూర్తిగా తొలగించే చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం ఆరవ తరగతి గదిని పరిశీలించి విద్యార్థిని విద్యార్థులకు ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈవో క్రిష్టప్ప, మండల ప్రత్యేక అధికారి పశుసంవర్ధక శాఖ జెడి శుభదాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-పుట్టపర్తి: ఈనెల 17న సోమవారం కదిరి ఆర్డీవో కార్యాలయంలో జిల్లా ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) ఉంటుందని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కదిరి ఆర్డిఓ కార్యాలయం నందు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు కార్యక్రమం ఉంటుందని అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలని సూచించారు.

అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేసిన మంత్రి సత్య కుమార్

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం పట్టణంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, హిందూ స్మశాన వాటికలో సిసి రోడ్డు,సీసీ కలవల్ నిర్మాణం, ముస్లిమ్స్ స్మశాన వాటికలో జంగల్ క్లియరెన్స్ , మట్టితో చదును చేసే పనులు మంత్రి ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఈ అభివృద్ధి కార్యక్రమాలకు మొత్తం 1.583 కోట్ల రూపాయల నిధులు కేటాయించబడ్డాయి అని,ఈ కార్యక్రమాల ప్రారంభంలో పాల్గొని, వాటి ప్రాముఖ్యతను వివరించారు. "ఈ కార్యక్రమాలు పట్టణంలో అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరచడమే కాక, ప్రజల జీవన ప్రమాణాలను కూడా పెంచుతాయని" చెప్పారు. ఈ భూమి పూజ కార్యక్రమంలో వివిధ స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు. మంత్రికి స్థానిక ప్రజలు,పార్టీ కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. భూమి పూజ తరువాత, కార్యాలయ ప్రాంగణంలో జరిగిన సభలో, మంత్రి పట్టణం అభివృద్ధి పై ప్రత్యేకంగా చర్చించారు. "మా ప్రభుత్వ దృష్టిలో ప్రతి గ్రామం, పట్టణం అభివృద్ధి చెందడం ముఖ్యమైనది అని, ఈ అభివృద్ధి కార్యక్రమాలు సమాజంలో శాంతిని, అభివృద్ధిని పెంచుతాయని తెలిపారు.

ప్రయాణ సమయంలో తప్పక హెల్మెట్ ధరించాలి

ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

విశాలాంధ్ర-కదిరి: ప్రయాణ సమయంలో ప్రతి వాహనదారుడు హెల్మెట్, కారు జీపు నడిపే సమయంలో సీట్ బెల్ట్ తప్పక ధరించాలని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. రహదారి భద్రత ఉత్సవాల ముగింపు సందర్భంగా వాహనదారులకు సలహాలు సూచనల కార్యక్రమంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ మనిషి జీవితం చాలా ప్రధానమైనదన్నారు. డ్రైవర్లు కండిషన్ లేని వాహనాలు నడపటం,నిర్లక్ష్యంగా వాహనాలు నడపటం, అతి వేగంగా ప్రయాణం చేయడం వలన 87శాతం మంది మృత్యువాత పడుతున్నారన్నారు. ప్రజల ఆరోగ్యమే ప్రథమ ప్రాధాన్యతగా ప్రభుత్వం పని చేస్తుందని ప్రభుత్వ ఉద్దేశాన్ని, చట్టాన్ని గౌరవిస్తూ సమాజ హితువు కోసం పనిచేయాలని హితువు పలికారు. ప్రయాణ సమయంలో ఏమాత్రం అదుపు తప్పిన తమ ప్రాణాలు కోల్పోయి నమ్ముకున్న తల్లిదండ్రులు, భార్యా పిల్లలు అనాధలై సమాజంలో వారు చిన్నచూపుకు గురవుతున్నారన్నారు. వాహనదారులు సాధ్యమైనంతవరకు వేగాన్ని తగ్గించి తమ గమ్యస్థానాన్ని చేరుకోవాలని ఆనంద జీవితాన్ని గడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వీవి ఎస్ శర్మ,ఆర్డీవో శ్రీనివాసులు, టిడిపి నాయకులు పవన్ కుమార్ రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి, కృష్ణమోహన్ నాయుడు, డైమండ్ ఇర్ఫాన్ పాల్గొన్నారు.

మాజీ వార్డ్ మెంబర్ మృతికి మంత్రి సునీత నివాళి

విశాలాంధ్ర-పెనుకొండ : పట్టణంలోని మారుతి నగర్ కాలనీ కి చెందిన టిడిపి నాయకుడు , మాజీ వార్డు మెంబర్ బోయ గోపి విజయవాడ ఆస్పత్రిలో అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న మంత్రి సవితమ్మ బోయ గోపి మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలియజేశారు. విజయవాడ ఆస్పత్రి నుంచి పెనుకొండకు పార్థీవదేహాన్ని తరలించేందుకు మంత్రి సవితమ్మ ప్రైవేటు అంబులెన్స్ వాహనానికి రూ.30 వేలు కేటాయించి పంపించారు.

ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ పెనుకొండ పట్టణంలోని మారుతి నగర్ కాలనీలో బోయ గోపి పార్థీవదేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి, టిడిపి పార్టీ జెండా కప్పి,నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది, ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వెంకటేశ్వరరావు , టీడీపీ పట్టణ పార్టీ అధ్యక్షులు శ్రీరాములు, మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, త్రివేంద్ర, మణి,లక్ష్మి దేవమ్మ, శ్రీదేవి,కరికర ఖన్నా, కడ్డీలు రవి, చెంద్రాయుడు, బందా నూర్, సోము, శ్రీకాంత్, బాబి రెడ్డి, గోపాల్ పాల్గొన్నారు.

పుల్వామా దాడిలో మృతి చెందిన వీర సైనికులకు ఘన నివాళులు

విశాలాంధ్ర-ధర్మవరం: పుల్వామా దాడిలో మృతి చెందిన వీర సైనికులకు పట్టణంలోని ఆదర్శ సేవా సంఘం, ఆదర్శ పార్కు కమిటీ వారు ఘనంగా నివాళులు అర్పించారని అధ్యక్షులు కృష్ణమూర్తి, చెన్న సూర్యప్రకాష్ తెలిపారు. అమరవీరుల స్థూపం వద్ద అధిక సంఖ్యలో ప్రజలతో పాటు కమిటీ వారు పూలు వేసి ఘనంగా నివాళులు అర్పిస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని దైవ ప్రార్థన చేశారు. అనంతరం కృష్ణమూర్తి,చెన్న సూర్య ప్రకాష్, మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన వీర సైనికులను స్మరించుకోవాల్సిన అవసరం దేశ ప్రజలందరికీ ఉందని తెలిపారు. వీర జవానులు లేనిదే మనం లేము అని గుర్తు చేశారు. పుల్వామా దాడి మన దేశానికి చీకటి రోజు అవుతుందని, ప్రాణ త్యాగం చేసిన వీర సైనికుల సేవలు ఎనలేనివినని పేర్కొన్నారు. కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో గుద్దిటి నాగార్జున, నాగభూషణం, మారుతి కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రేపు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ఆర్డిఓ కార్యాలయంలో కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం నిర్వహిస్తున్న"ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం"నో రెవెన్యూ డివిజన్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్డిఓ మహేష్ తెలిపారు. డివిజన్ పరిధిలోని ఏడు మండలాలలో గల ప్రజలు సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. ప్రకటించిన షెడ్యూల్ తేదీలలో న్యాయ పరిష్కారం ఉంటుందని తెలిపారు.

ఉద్యోగులపై దుష్ప్రవర్తన సహించం

విశాలాంధ్ర-ధర్మవరం: ఈనెల 11న పోతుకుంట గ్రామ సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్‌ను దుర్భాషలాడిన దురదృష్టకర సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని ఎంపీడీవో సాయి మనోహర్ శనివారం ప్రకటనలో తెలిపారు. ధర్మవరం మండలంలోని ప్రభుత్వ ఉద్యోగులందరి భద్రత, శ్రేయస్సును కాపాడటానికి కట్టుబడి ఉన్నామని పునరుద్ఘాటించారు. ప్రభుత్వ ఉద్యోగులపై ఇలాంటి దుష్ప్రవర్తన లేదా దాడులను సహించమని, ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాము అని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా నిరోధించడానికి, డైలీ యువర్ ఎంపీడీవో సెల్ నెంబర్ 9490610505" జి ఎస్ డబ్ల్యూ ఎస్ సిబ్బంది దాడి, వేధింపులు లేదా ఇతర పని సమస్యల గురించి నివేదించడానికి ఒక ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేయబడింది అని తెలిపారు. అన్ని నివేదికలు గోప్యంగా పరిగణించబడతాయని, సమస్యలను సమిష్టిగా పరిష్కరిం చడానికి, అవసరమైన చర్యలు తీసుకోవడానికి కట్టుబడి ఉన్నామని చెప్పారు.

ఉద్యోగుల గ్రీవెన్స్ పరిష్కార సెల్.. ఎంపీపీ ధర్మవరంలోని ఉద్యోగుల గ్రీవెన్స్ పరిష్కార సెల్ ఉద్యోగులందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పోతుకుంటలో జరిగిన సంఘటనలు ఆమోదం కాదని ఇలాంటివి పునరావృతం కాకూడదని ఉద్యోగులందరూ కలిసి పనిచేయాలని సూచించారు.

రక్తం కోసం దళారులను నమ్మొద్దు

విశాలాంధ్ర-ధర్మవరం: రక్తం కావలసినవారు నేరుగా బ్లడ్ బ్యాంకుకు వెళ్ళవచ్చునని, దళారులను నమ్మవద్దని రక్త బంధం ఆర్గనైజేషన్, రజనీ ట్రస్ట్ అధ్యక్షులు కన్నా వెంకటేష్ తెలిపారు. శనివారం మాట్లాడుతూ అనంతపురంలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సంస్థలో బ్లడ్ బ్యాంకు అందుబాటులో ఉన్నాయని, ఎమర్జెన్సీ ఉన్నప్పుడు తాము తెలిపిన ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి నేరుగా వెళ్లి ప్రభుత్వ అనుమతి ధరల ప్రకారం చెల్లించవచ్చునని తెలిపారు. మధ్యవర్తుల ఫోన్ నెంబర్ల ద్వారా మోసపోరాదన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందే వారికి రక్తం అవసరమైతే ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ సెంటర్ అనంతపురం వారి ద్వారా 800 రూపాయలు (అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి మాత్రమే), ఇతరత్రా ప్రైవేట్ ఆసుపత్రులకు 1400 రూపాయలు, అలా కాకుండా రక్తం ఇచ్చి బ్లడ్ కావలసిన వారికి 1100 రూపాయలు చెల్లించవలసి ఉంటుందని తెలిపారు. ప్రమాదాలు జరిగినప్పుడు మీరు ఇచ్చిన రక్తం వారికి పునర్జన్మను ఇస్తుందని తెలిపారు.

ఏపీడబ్ల్యూజేయుకు రూ.లక్ష విరాళం ప్రకటించిన పరిటాల శ్రీరామ్

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని సిఎస్సి కార్యాలయంలో శనివారం జిల్లా ఏపీయూ డబ్ల్యూజె సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ ఒక సమస్యను ప్రపంచంలో ఏ స్థాయి కన్నా తీసుకెళ్లే శక్తి కేవలం జర్నలిస్టుకే ఉందని, సమాజంలో జరిగిన ప్రతి విషయానికి రెండో కోణాన్ని చూపించేదే పాత్రికేయలని తెలిపారు. ప్రతి ప్రాంతంలోనూ ప్రెస్ క్లబ్బు తోపాటు ప్రతి జర్నలిస్టుకు సొంత ఇల్లు ఉండాలని తెలిపారు. అనంతరం ఏపీయూడబ్ల్యూజేకు రూ.లక్ష విరాళాన్ని ప్రకటించారు. ఏపీ యు డబ్ల్యూజే నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు.

హాస్టల్ విద్యార్థులకు వైద్యపరీక్షలు

విశాలాంధ్ర-అగళి : స్థానిక బిసి హాస్టల్ విద్యార్థులకు శనివారం డాక్టర్ ఆధ్వర్యంలో వైద్యా పరీక్షలు నిర్వహించారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులు ఆరోగ్య విషయంలోనూ ఆహార నియమాలను జాగ్రత్తగా ఉండాలన్నారు, ఏదైనా అనారోగ్య సమస్య ఏర్పడితే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్‌ని సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో సికిందర్ భాష సిబ్బంది రంగనాథప్ప రఘు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీలోకి చేరిన ఎంపీపీ, వైస్ ఎంపీపీ, ఎంపీటిసిలు

విశాలాంధ్ర-అగళి : మండలంలో వైసీపీకి భారీ షాక్ తగిలింది.ఎంపీపీ రేణుక కామరాజు, వైస్ ఎంపీపీ హేమంత రాజు, పి.బ్యాడిగెరా ఎంపీటీసీ జయమ్మ సురేష్, ఇనగలూరు ఎంపీటీసీ నాగరాజులు వైసీపీ పార్టీకి రాజీనామా చేసి మడకశిర ఎమ్మెల్యే టీటీడీ బోర్డు సభ్యులు ఎమ్మెస్ రాజు మడకశిర తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో శనివారం తెలుగుదేశం పార్టీలో చేరారు. ఎంపీపీ రేణుక కామరాజు వైస్ ఎంపీపీ హేమంత్ రాజు ఎంపీటీసీలు నాగరాజు, జయమ్మ సురేష్, సీనియర్ నాయకులు గోవిందప్ప, 200 కుటుంబాలకు పసుపు కండువా కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ సాదరంగా ఆహ్వానించారు. కూటమి ప్రభుత్వంలో అగళి మండలం అభివృద్ధి జరుగు తుందని ఆశించి టీడీపీలో చేరినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఉమేష్, రాష్ట్ర వక్కలిగా కన్వీనర్ వీఎం పాండురంగప్ప, కన్వీనర్లు కుమార్ స్వామి పాల్గొన్నారు.

వైసీపీ నాయకుడు భూకబ్జా బట్టబయలు

విశాలాంధ్ర-పెనుకొండ : మండల పరిధిలోని శెట్టిపల్లి గ్రామం సర్వేనెంబర్ 28-2లో 28 సెంట్లు పట్టా భూమి సరోజమ్మ భర్త వెంకట్రావు పేరుమీద ఉంది ఈ భూమి సరోజమ్మ తండ్రి వెంకోబ రావు పసుపు కుంకుమ కోసం ఇచ్చారని వీరు బతుకుదెరువు కోసం సరోజమ్మ కుమారులు చలపతిరావు, రాఘవ, అరుణ్ కుమార్, వివిధ ప్రాంతాలలో పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరు గ్రామంలో లేని సందర్భాన్ని చూసి వైసిపి నాయకుడు బుక్కపట్నం నందు దొంగ రిజిస్టర్ చేసుకొని భూమి కబ్జా చేశారని, ఆ భూమిలో సరోజమ్మ పేరు మీద 10 సెంట్లు అంగన్వాడీ కేంద్రం నిర్మించుటకు దానంగా ఇస్తున్నామని మిగతా భూమి స్వాధీనం చేయాలని తాసిల్దార్ శ్రీధర్ కు చలపతిరావు వినతిపత్రాన్ని ఇచ్చారు, ఆ భూమిలో అంగన్వాడి కేంద్రం నిర్మించుటకు కొలతలకు వెళితే కృష్ణారెడ్డి అనే వ్యక్తి అధికారులను దూషిస్తున్నారని, అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని భూమి సరోజమ్మ వారి కుమారులకు సంబంధించిందని వారికి న్యాయం చేస్తామని తాసిల్దార్ శ్రీధర్ తెలిపారు. హక్కుదారులకు భూమిని స్వాధీనం చేస్తామని తెలిపారు.

అంగనవాడీ కేంద్రానికి విద్యుత్ సౌకర్యం కల్పించిన ముత్తుకూరు సర్పంచ్

విశాలాంధ్ర-గుడిబండ : మండలంలోని ముత్తుకూరు గ్రామపంచాయతీ పరిధిలోగల ఎమ్మెస్ తాండ గ్రామంలో గత మూడేళ్లుగా అంగనవాడి కేంద్రంలో వేసవికాలంలో తీవ్ర ఇబ్బందులు పడే విషయాన్ని స్థానిక సర్పంచ్ జగదాంబ కృష్ణప్ప దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించారు. శనివారం సర్పంచ్ అంగనవాడి కేంద్రాల్లో విద్యుత్తు వైరింగ్ సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి టీచర్ నాగరత్నమ్మ హెల్పర్ చింతామణి సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

చంద్రబాబుతోనే స్వర్ణాంధ్ర సాధ్యం..

విశాలాంధ్ర-బుక్కపట్నం : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ తోనే స్వర్ణాంధ్ర సాధ్యమవుతుందని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు. శనివారం మండల పరిధిలోని చంద్రాయుని పల్లి గ్రామంలో చంద్రాయుని స్వామి తడక మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోనే మన రాష్ట్రం స్వర్ణాంధ్ర సాధ్యమని పేర్కొన్నారు. మాఘ మాసం మూడవ శనివారం తడక మహోత్సవానికి హాజరై స్వామి వారికి మొక్కులు తీర్చుకొని నూతన వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పురోహితులు, జిల్లా వంశస్థులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం

విశాలాంధ్ర-గోరంట్ల: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రోడ్లపై, మురికి కాలువలలో చెత్తాచెదారం వేయడం వల్ల రోగాలు ప్రబలి మానవాళికి ముప్పు ఏర్పడుతుందని ఎంపీడీవో నరేంద్ర కుమార్ తెలిపారు. శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని గోరంట్ల పట్టణంలో నిర్వహించారు, పట్టణంలో ర్యాలీ నిర్వహించి, మానవహారం, ప్రతిజ్ఞా కార్య క్రమాలు చేపట్టారు, ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి సుబ్రమణ్యం,సంజయ్ కుమార్ నాయక్, బిజెపి,టిడిపి,జనసేన కూటమి నాయకులు,టిడిపి మండల కన్వీనర్ సోమశేఖర్, పట్టణ కన్వీనర్ రఘునాథ్ రెడ్డి,బిజెపి మండల కన్వీనర్ బోయ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజా గ్రీవెన్స్ లక్ష్యం

విశాలాంధ్ర-ఓబుళదేవరచెరువు: ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డిలు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని శ్రీ వెంకటసాయి ఐటిఐ కళాశాలలో శనివారం ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ ఫలాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని, వివిధ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు స్థానిక ముస్లిం మైనార్టీ నాయకుడు తుమ్మల మహబూబ్ బాష భోజన సౌకర్య ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సువర్ణ, పుట్టపర్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జీ పత్తి చంద్రశేఖర్, మాజీ జెడ్పిటీసి పిట్టా ఓబుళరెడ్డి, డిఎస్పీ విజయ కుమార్, తహశీల్దారు అనంతాచారి, ఎంపిడిఓ రాబర్ట్, పాల్గొన్నారు.

విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలి

విశాలాంధ్ర-రొళ్ల : పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన అందించాలని ఎంఈఓ ఎస్.శ్రీధర్ పేర్కొన్నారు శనివారం మండలంలోని మూడు పాఠశాలల్లో స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించారు అందులో భాగంగా రొళ్ల,అలుపనపల్లి ఎమ్.రాయపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాలకు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, జెడ్పీ ఉన్నత పాఠశాల సబ్జెక్టు ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సి మరియు డి గ్రేడ్లలోని విద్యార్థులకు ఉపాధ్యాయులకు అభివృద్ధికి నూతన ప్రణాళికలు గురించి చర్చించారు. విద్యార్థులు ఇంగ్లీష్ చదవడంలో తమ సామర్థ్యాలను ఎలా మెరుగుపరచాలి తెలిపారు. నాలుగు ఐదవ వ తరగతి విద్యార్థులకు ఇంగ్లీష్ గ్రామర్ గురించి బోధన గురించి చర్చించార, 1, 2 తరగతిలో విద్యార్థులకు డెమో గురించి నాలుగవ తరగతి విద్యార్థులకు గణిత బోధనలో ఎదురయ్య సమస్యలను ఉపాధ్యాయులందరని అడిగి తెలుసుకున్నారు

అప్పలకుంట అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

విశాలాంధ్ర-హిందూపురం : అప్పలకుంట గ్రామంలో అంగన్వాడి కేంద్రాన్ని, శనివారం జిల్లా వ్యాధి నిరోధక అధికారి డాక్టర్. శ్రీనివాస్ రెడ్డి వ్యాధి నిరోధిక కార్యక్రమంను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. పిల్లలకు అందుతున్న సేవలు యొక్క రికార్డులు ను తనిఖీ చేశారు. అన్ని సేవలు సంతృప్తిగా ఉన్నాయని తెలుపారు. ఈకార్యక్రమంలో బేవనహళ్లి వైద్యాధికారిణి పద్మజ, ఎంపీహెచ్ఈవో. మల్లప్ప, ఎం ఎల్ హెచ్ పి. శాంత కుమారి, ఆశ మంజుల పాల్గొన్నారు.

అగ్నికి 20 చింతచెట్లు బూడిద

విశాలాంధ్ర - అగళి : మండలపరిధిలోని కోడిపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్ పంట పొలంలో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో 1.50 ఎకరంలో గల పంట చేతికొచ్చిన 20 చింత చెట్లు అగ్ని అహుతిలో బూడిద పాలైందని బాధిత రైతు తెలిపారు. అంగవైకల్యంతో బాధపడుతున్న నా కుటుంబీకులు నేను 8 ఏళ్ల నుండి బిందెలతో నీళ్లు మోసి, ట్యాంకర్లతో నీళ్ళను పట్టించి పెంచిన 20 చింత చెట్లు అగ్నికి ఆహుతికి గురయ్యాయని బోరున విలపించారు. రాత్రివేళ ఈ సంఘటన జరగడంతో ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ద్వారా పరిహారాన్ని మంజూరు చేయించి ఆదుకోవాలని కోరారు.

పీహెచ్‌సీ అభివృద్ధికి సౌకర్యాలు కల్పిస్తాం

విశాలాంధ్ర-రొద్దం : స్థానిక ప్రాథమిక వైద్యశాలను హిందూపూర్ పార్లమెంట్ సభ్యులు బీకే పార్థసారథి బెల్ కంపెనీ ప్రతినిధులతో కలిసి శనివారం పరిశీలించారు ఈ సందర్భంగా డాక్టర్లు సోమశేఖర్ రెడ్డి భాగ్యలక్ష్మి సిబ్బందితో ప్రాథమిక వైద్యశాలకు ఉన్న అవసరాలు వీటితోపాటు ఏమేమి రోగుల అవసరాలకు కావాల్సివస్తుందో తదితరు విషయాలను డాక్టర్లను అడిగి తెలుసుకొని బెల్ కంపెనీ ప్రతినిధులకు తెలియజేసి ప్రాథమిక వైద్యశాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీడీపీ శీను నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

దృష్టి లోపాన్ని జయిద్దాం ..

విశాలాంధ్ర-తనకల్లు : దృష్టిలోపాన్ని జయించి మన భవిష్యత్తుకు బాటలు వేసుకుందామని డీపీఎం డాక్టర్ అనురాధ తెలిపారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో దృష్టి లోపం ఉన్న 18 మంది విద్యార్థినిలకు ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ కార్యక్రమం శనివారం జరిగింది. ముఖ్య అతిథులుగా టిడిపి మండల కన్వీనర్‌రెడ్డి శేఖర్ రెడ్డితో పాటు హాస్పిటల్ అభివృద్ధి కమిటీ మెంబర్ సోమ పాలెం నాగభూషణలు హాజరయ్యారు. కంటి అద్దాల పంపిణీ అనంతరం డాక్టర్ అనురాధ మాట్లాడుతూ పాఠశాలలో 253 మంది విద్యార్థులకు పరీక్షలు చేశారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, ఆదివారం 16, ఫిబ్రవరి 2025

విద్యారంగంపై అధికారుల వైఖరి మారలేదు

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: రాష్ట్రంలో ప్రభుత్వాలు మారినా ఉపాధ్యాయులు విద్యారంగంపై అధికారుల వైఖరి ఏమాత్రం మారలేదని ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు గౌని మోహన్ రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం 5.30 వరకు క్లస్టర్ సమావేశాలు పెట్టడం వలన సుదూరప్రాంతాల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు ముఖ్యంగా మహిళా ఉపాధ్యాయులు రవాణాసౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యారని, అదేవిధంగా 12 గంటలకే విద్యార్థులను ఇంటికి పంపడం వల్ల పనులకు వెళ్ళిన తల్లిదండ్రులు ఇంటివద్ద లేకపోవడం వలన పిల్లలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు ఉపాధ్యాయులను ఇలాంటి అనాలోచిత నిర్ణయాలతో, వేధింపులకు గురిచేయడాన్ని మానుకోవాలని డిమాండ్ చేశారు, లేనియెడల ఏపీటీఎఫ్ అధ్వర్యంలో పెద్దయెత్తున ఉద్యమిస్తామని అన్నారు.

డంపు చేసిన ఇసుక సీజ్

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండలంలోని ఓబులాపురం గ్రామ శివారులోని సుమారు 9 ఇసుక ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుక కుప్పలను స్వాధీనం చేసుకొని, ఓబులాపురం గ్రామానికి చెందిన బసవరాజు నాగరాజు లపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ గురు ప్రసాద్‌రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో గంగన్న మల్లికార్జున పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌లో స్వచ్ఛభారత్

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: డీ.హిరేహాల్ పోలీసుస్టేషన్‌లో శనివారం ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి సిబ్బంది స్వచ్ఛభారత్ నిర్వహించారు. పోలీస్ స్టేషన్ ఆవరణాన్ని శుభ్రం చేశారు.

విద్యార్థులకు వాటర్ బాటిల్స్ పంపిణీ

విశాలాంధ్ర-అనంతపురం క్రైం: వేసవిని దృష్టిలో ఉంచుకొని ఎన్ కే సి సేవా సంస్థ సభ్యులు శనివారం రాస్ పాఠశాల లోని వికలాంగుల పిల్లలకు వాటర్ బాటిల్స్ వితరణ చేశారు. ఎంకేసి సేవా సమితి అధ్యక్షుడు కమలనాథ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మాట్లాడుతూ ఎన్ కే సి సేవా సమితి గత 15 సంవత్స రాలుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిం దన్నారు. పాఠశాలల విద్యార్థులకు, వికలాంగులకు వారి కనీస అవసరాలకు సరిపడు వస్తువులను అంది స్తున్నారు. సహృదయం కలిగిన దాతలు అందరూ ఇదే మార్గంలో పయనిస్తూ సాటి మనుషులకు సహాయం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగు వెలుగు టీవీ రెడ్డి, సాకే సుధాకర్, శంకర్ రెడ్డి, డిఓపి పవన్ లింగాల, వెంకటేష్ పాల్గొన్నారు. స్కూల్ సిబ్బంది, విద్యార్థులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

శాస్త్ర, సాంకేతిక విజ్ఞానాన్ని కొత్త పుంతలు తొక్కించాలి

విశాలాంధ్ర-రాప్తాడు: నేటి సమాజంలో ఆధునిక సాంకేతికత పెరుగుతున్న కొద్దీ నూతన అంశాలను ఆవిష్కరించాల్సిన అవసరం ఉందని ఎస్వీఐటీ ఇంజినీరింగ్ కళాశాల కరస్పాండెంట్ వీ.బీ.ఆర్.శర్మ, చైర్మన్ బీ.వీ.కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ వెన్నపూస రవీంద్రరెడ్డి సూచించారు. హంపాపురం సమీపంలోని ఎస్వీఐటీలో శనివారం హ్యూమనిటీస్ అండ్ బేసిక్ సైన్స్ డిపార్ట్మెంట్, రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ విభాగాల ఆధ్వర్యంలో పోస్టర్ ప్రెజెంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ సమాజానికి దోహదపడే నూతన అంశాలపై అవలోకనం చేసుకోవాలన్నారు. సాంకేతిక వ్యవస్థల ఉత్పత్తి, పంపిణీ, వినియోగం ఈ కార్యకలాపాల యొక్క పరిణామాలు వివిధ సమూహాల ప్రజలపై ఎలా ఉంటాయి అనే వాటిని అధ్యయనం చేయాలన్నారు. ఇందులో మొదటి ఏడాది విధ్యార్థులు సైన్స్ అండ్ టెక్నాలజీ అంశాలమీద మీద పోస్టర్స్ ప్రదర్శించారు. కార్యక్రమంలో కళాశాల ఎండీ వెన్నెపూస రమాకాంత్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ టి.విష్ణు వర్ధన్, ఏ.ఓ వీ. వెంకట శివారెడ్డి, హెచ్అండ్ఎస్ విభాగాధిపతి డాక్టర్ డి.మధుసూధన్‌రెడ్డి, ఆర్అండ్‌డీ డైరెక్టర్ డి.రాఘవ రాజు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కల్లూరు, కొప్పలకొండలో ఇసుకాసురులు ?

- అడ్డగోలుగా ఇసుక రాయల్టీ
- ఎక్కడ సెబీ.. ప్రశ్నిస్తున్న ప్రజలు?
- ట్రాక్టర్లతో దిగుమతి టిప్పర్లుతో ఎగుమతి..

విశాలాంధ్ర-గార్లదిన్నె: మండల పరిధిలోని కల్లూరు కొప్పలకొండ ఇల్లూరు గ్రామాల నుంచి అక్రమ ఇసుక రవాణా జరుగుతున్న పట్టించుకోని వైనం. రాత్రి పగలు తేడా లేకుండా వందలకొద్ది ఇసుక ట్రాక్టర్లు , టిప్పర్లుకు రవణా అడ్డు అదుపు లేకుండా ఎక్కడపడితే అక్కడ గుంతలు అక్కడ రైతులకు ఇబ్బంది కలిగించాలా రాత్రికి రాత్రి వారి పొలాల్లో నుంచి దోచేస్తున్నారు ఇసుక రవాణా దారులు ఎన్ హెచ్ 44 హైవే పైన రై రై రైమ్ అంటూ ఇసుక ట్రాక్టర్లు ఇసుక ట్రిప్పర్లు తిరుగుతున్నాయి . ప్రజలు తమ అవసరాలకు సమీపంలోని వాగుల్లో ఇసుక తీసుకెళ్లచ్చని ప్రభుత్వం స్పష్టం చేసింది . దీంతో ఎడ్లబండ్లు, ట్రాక్టర్లు ద్వారా కొద్ది మొత్తంలో ఇసుకను తీసుకెళుతున్నారు. ఇదే అదనుగా అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. ట్రాక్టర్లో ద్వారా దిగుమతి చేసుకొని టిప్పర్లకు ఎగుమతి చేస్తున్నారు. విధానంలోని లోపాలను ఆసురుగా చేసుకొని అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. పార్టీ పెద్దలను అడ్డుపెట్టుకొని జోబులు నింపుకుంటున్నారు . వాగుల నుంచి ఇసుక ఎడ్లబండ్ల ద్వారా ట్రాక్టర్ల ద్వారా తీసుకొచ్చి అక్కడ నుంచి టిప్పర్లు ద్వారా పట్టణాలు, నగరాలకు ఎగుమతి చేస్తున్నారు. ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తీసుకొచ్చి గుట్టలు గుట్టలుగా ఊరికి బయట పొలాలలో నిలువ చేస్తారు ఇక సాయంత్రం అవగానే అక్కడికి టిప్పర్లు వస్తున్నాయి. యంత్రాల సాయంతో అక్కడ నిలవ చేసిన ఇసుకను టిప్పర్లాలో లోడ్ చేస్తున్నారు .20 టన్నుల టిప్పర్ లో ఇసుకను నింపి . పరిసరాల ప్రాంతాలకు తరలిస్తున్నారు . పెద్దలను అడ్డుగా పెట్టుకొని ఈ దందాలను సాగిస్తున్నారు. జరుపుతున్నా వారేమో మమ్మల్ని ఎవరు ఆపేది అనే విధంగా వ్యవహరిస్తున్నారు. అధికారులు ఎక్కడ సెబ వ్యవస్థ ఎక్కడ రాయల్టీ ఎక్కడ అన్నట్టు ప్రజల ప్రశ్నిస్తున్నారు వారు మాత్రం పట్టించుకోని వైనం. ఇకనైనా అరికడతారా ఈలాగే కొనసాగిస్తారా వెచ్చి చూడాలి మరి.

సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులకు భూమి పూజ

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ నియోజకవర్గం చాబాల గ్రామంలో రూ.8 లక్షల నిధులతో నూతనంగా నిర్మించునున్న సీసీ రోడ్డు ఇరువైపులా డ్రైనేజీ పనులకు శనివారం గ్రామ మాజీ సర్పంచ్ సి.ఎర్రి స్వామి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, పార్టీ సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు సహకారంతో స్థానిక మారెమ్మ అవ్వ గుడి దగ్గర నుండి హెరాతూరు రస్తా వరకు సాకే కర్రెప్ప ఇంటి వద్ద నుంచి హెరాతూరు రాస్తా వరకు సిసి రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజ్ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు పంపాపతి కామాటం శ్రీనివాసులు, ఎస్.మహేష్, మూర్తి, రాంబాబు, దాసరి నాగరాజు, దాసరి నారాయణ, అంగడి తిప్పయ్య, జంగ్లప్ప, ఎం జె, ముండ్ల చంద్రశేఖర్, సోమశేఖర్, ఎల్లప్ప, సాకే నరసింహులు, రుద్ర, ఇంజనీర్ అసిస్టెంట్ ప్రమోద్ మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఇంకుడు గుంతలు ప్రారంభించిన ఏపీడీ

విశాలాంధ్ర-శెట్టూరు: ప్రతి ఒక్కరు కూడా ఇంకుడు గుంతలు తీసుకుని గ్రామాన్ని ఆదర్శ గ్రామానికి తీర్చిదిద్దాలని ఏపీడి రమేష్ నాయక్ అన్నారు శనివారం మండల పరిధిలో యాటకలు గ్రామంలో స్వర్ణాంధ్ర,-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా వ్యక్తిగత ఇంకుడు గుంతలు ప్రారంభించిన కళ్యాణ్ దుర్గం ఏపీడి రమేష్ నాయక్ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరు కూడా ఇంకుడు గుంతలు తీసుకోవడం వలన మురికి నీరు రోడ్లమీద ప్రవహించకుండా ఇంకుడు గుంతల్లోకి వెళ్తాయి అన్నారు. దీనివల్ల మన ఆరోగ్యాలను కూడా కాపాడుకోవడం జరుగుతుందన్నారు నా చుట్టూ పరిసర పరిశుభ్రంగా ఉంచుకోవచ్చు అదేవిధంగా జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా చేపడుతున్న పనులు కూడా ప్రజలు ఉపయోగించుకోవాలని వారు సూచించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఈరన్న, ఇన్చార్జ్ ఎంపీడీవో రఘు రామారావు, ఏపీఓ నీరజ, ఈసీ వెంకటరమణ, టెక్నికల్ అసిస్టెంట్ సోమనాథ్, ఫీల్డ్ అసిస్టెంట్ కోటేష్ తదితరులు ఉపాధిని కూలీలు పాల్గొన్నారు.

సైబర్ మోసాలపై విస్తృత ప్రచారం

విశాలాంధ్ర-ఉరవకొండ: రోజురోజుకూ పెరుగుతున్న సైబర్ మోసాల పట్ల యువత, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరుతూ ఉరవకొండ ఎస్సై జనార్ధన్ నాయుడు అధ్వర్యంలో శనివారం పోలీసులు ఆటోకు మైకు ఏర్పాటుచేసి ఉరవకొండ పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ డిజిటల్ అరెస్టు, కేవైసీ, ఓటీపీ, నెట్‌బ్యాంకింగ్ ఫ్రాడ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్ స్కామ్, లాటరీ స్కామ్, క్రెడిట్ అండ్ డెబిట్ కార్డ్ స్కామ్, ఫేక్ యాప్స్, లోన్ స్కామ్స్, వర్క్ ఫ్రం హోమ్ స్కామ్, జాబ్ స్కామ్స్, యూపీఐ స్కామ్స్ వంటి సైబర్ మోసాల్లో యువత చిక్కుకుంటున్నారని తెలిపారు. ఓటీపీ, ఆధార్, పాన్ లేదా బ్యాంకు వివరాలు ఫోన్ చేసిన అపరిచితులకు వెల్లడించరాదని సూచించారు. వ్యక్తిగత సమాచారం లేదా డబ్బులు అడిగే అనధికార కాల్స్‌కు స్పందించ కూడదన్నారు. పోలీసు, సీబీఐ, ఈడీ వంటి ప్రభుత్వ సంస్థలు వీడియో లేదా వాయిస్ కాల్స్ ద్వారా మీపై ఎటువంటి దర్యాప్తు చేయవన్నారు.

సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన

విశాలాంధ్ర- ఉరవకొండ: సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య సిబ్బంది కూడా ప్రజలకు అవగాహన కల్పించాలని కడప మలేరియా జోనల్ అధికారి డాక్టర్ లక్ష్మానాయక్ తెలిపారు. శనివారం ఉరవకొండ నియోజకవర్గంలోని కొనకొండ్ల వజ్రకరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆయన సందర్శించి వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు. అంతే కాకుండా ఆయన ఇంటింటికి వెళ్లి సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించే కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే పాటించి, దోమల నివారణకు కృషి చేయాలని కోరారు. దోమల వల్ల డెంగీ, మలేరియా వంటి వ్యాధులు వస్తాయని అన్నారు. దోమలను నివారిస్తే వ్యాధులు దరిచేరవని తెలిపారు. కాచి చల్లార్చిన నీటిని తాగాలని సూచించారు. ఎవరికైనా చలిజ్వరం, తలపోటు, దగ్గు ఉంటే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. డాక్టర్లు, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఒగన్వాడి కేంద్రంలో స్వచ్ఛ దివాస్

విశాలాంధ్ర - నార్పల: మండల కేంద్రంలోని చైతన్య కాలనీ మినీ అంగన్వాడి కేంద్రంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమం నిర్వహించారు. ర్యాలీలో పాల్గొని మొక్కలు నాటడం, పరిసరాలు పరిశుభ్రం చేశారు. తల్లిదండ్రులతో పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. సిడిపిఓ భారతి మాట్లాడుతూ చెత్త కుప్పల తొలగింపు, తాగు నీటి వసతుల క్లోరినేషన్, మురుగు కాలువలు శుభ్రం చేయడం, కాలువల వద్ద చెత్త లేకుండా చూడటం, సామాజిక మరుగుదొడ్లను గుర్తించడం ఉపయోగంలోకి తీసుకురావడం, ఇంటింటా తడిచెత్త -పొడిచెత్త ప్రక్రియ కొనసాగించడం, కార్యాలయాలు పరిశుభ్రంగా ఉంచడం వంటి అంశాలను చేపట్టాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్ సునాలిని, కోఆర్డినేటర్ లావణ్య, అంగన్వాడీ కార్యకర్త జరీనా బేగం, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

ప్రసన్నాయపల్లిని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం

విశాలాంధ్ర-రాప్తాడు: మండలంలోని ప్రసన్నాయపల్లి పంచాయతీని ఆదర్శవంతంగా సమన్వయంతో కృషి చేస్తామని డీ.ఎల్.డి.ఓ లలితాబాయి, ఎంపీడీఓ బి.విజయలక్ష్మి అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ప్రసన్నాయపల్లి గ్రామంలో శనివారం మానవహారం, ప్రతిజ్ఞ చేయించి పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ ఆనంద్ ప్రసాద్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ జి. వరలక్ష్మి, సర్పంచ్ శశికళ, పంజగల శ్రీనివాసులు, పంచాయితీ కార్యదర్శి ప్రేమ్ కుమార్, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామంలో ఎక్కడా చెత్త దిబ్బలు లేకుండా చూసుకోవాలని, వీధులను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దీనివల్ల అనారోగ్యాల బారిన పడకుండా ఉండొచ్చన్నారు. అనంతరం తడి చెత్త, పొడి చెత్త డస్ట్ బిన్నులను పంపిణీ చేశారు.

వైభవంగా శ్రీవారి పల్లకీ ఉత్సవం

విశాలాంధ్ర-ఉరవకొండ : మండలంలోని పెన్నాహెూబిలం లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో శ్రీవారి పల్లకి ఉత్సవం కార్యక్రమం శనివారం సాయంత్రం వైభవంగా జరిగింది. శ్రీదేవి, భూదేవి సమేత నరసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభయమానంగా తీర్చిదిద్దిన పల్లకిలో కొలువుదీర్చి ఆలయం చుట్టూ ప్రదక్షణ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సాకే రమేష్ బాబు, అర్చకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

స్కూల్ కాంప్లెక్స్ సమావేశాల నిర్వహణ

విశాలాంధ్ర- నార్పల : మండల వ్యాప్తంగా మూడు చోట్ల స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు శనివారం మధ్యాహ్నం నుండి ఏర్పాటు చేసినట్లు మండల విద్యాధికారులు కృష్ణయ్య నారపరెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ బాలుల పాఠశాలలోను కేశేపల్లి, పప్పూరు ఉన్నత పాఠశాలలో మండలాల అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులకు స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించడం జరిగిందని ఉన్నత పాఠశాలలు, ప్రాథమికోన్నత పాఠశాలలు ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు వేరువేరుగా సమావేశాలు నిర్వహించడం జరిగింది. ఉన్నత పాఠశాలలు ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులకు సబ్జెక్టుల వారీగా సిలబస్ గురించి ఆరా తీశారు. అనంతరం పిల్లల విద్యాభ్యాసం విద్యార్థుల హాజరు శాతం, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పెంచడానికి తీసుకుంటున్న చర్యలు తదితర వాటి గురించి చర్చించారు. అదేవిధంగా అన్ని పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం ఇవ్వాలని ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించాలని తెలిపారు. ప్రతినెల మూడవ శనివారం మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు ఉంటాయని విద్యాధికారులు కృష్ణయ్య నారపరెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు రవికుమార్, నాగేష్, జయరాం రెడ్డి, వెంకటరెడ్డి, రాధా మండలం లోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

అలరించిన భరతనాట్యం..

విశాలాంధ్ర-గోరంట్ల : మండలంలోని బూదిలి శ్రీ కాడిమాను ఆంజనేయస్వామి గుడిలో కర్ణాటక గౌరీ బిదునూరు వాళ్ళు ప్రదర్శించిన భరతనాట్యం అలరించింది, గుమ్మయ్య గారిపల్లి క్రాస్ వద్ద గల మారెమ్మ గుడి ట్రస్ట్ తరపున ఆలయ అర్చకులు దేవరాజు స్వామి, బూదిలి కాడిమాను అంజనేయస్వామి ఆలయ అర్చకులు శేఖర్ స్వామి వారి ఆధ్వర్యంలో జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు, బూదిలి పంచాయతీ ఎంపీటీసీ ఈడిగ మంజునాథ గౌడ్, ఈడిగ రవి పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-శింగనమల: శింగనమల మండల ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అనంతపురం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శింగనమల సీఐ కౌలుట్లయ్య ఆధ్వర్యంలో శింగనమల పోలీస్ స్టేషన్లో సైబర్ క్రైమ్ పై ఎస్సై విజయ్ కుమార్ అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈజీ మనీ ఆశ చూపి సైబర్ నేరగాళ్లు అకౌంట్లో ఉన్న డబ్బుల్ని మోసాలతో స్వాహా చేస్తున్నారని, మెలకువగా ఉండాలి మైకు ద్వారా ప్రజలకు సూచించారు. ఈ హెడ్ కానిస్టేబుల్ జింకల భాష పోలీస్‌స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

పీవీకేకే ఐటీలో ఎంబెడెడ్‌పై శిక్షణ

విశాలాంధ్ర-జేఎన్టీయూపి : పీవీకేకే ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం సిఎస్ఇ విభాగాలు సంయుక్తంగా ఫుల్‌స్టాక్ డెవలప్‌మెంట్ ఎంబెడెడ్ సిస్టమ్స్ అధ్యాపకులు ధరణి, డా.వీణపై రెండు రోజులపాటు జరిగిన సదస్సు శనివారంతో ముగిసినది. ఫ్రంట్-ఎండ్, బ్యాక్-ఎండ్ డెవలప్ మెంట్, డేటాబేస్ మేనేజ్‌మెంట్, ఏపీ డిజైన్ వంటి అంశాలపై నిపుణుల ఉపన్యాసాలు జరిగాయి. అలాగే ఎంబెడెడ్ సిస్టమ్స్ లో మైక్రోకంట్రోలర్లు, సెన్సార్లు, ఆక్చుయేటర్లు, ఐ ఓ టి రియల్-టైమ్ సిస్టమ్స్, ఫర్మ్‌వేర్ ఇంజినీరింగ్ వంటి అంశాలపై ప్రాక్టికల్ ట్రైనింగ్ అందించారు. ఈ కార్యక్రమాన్ని సిఎస్ ఈ విభాగాధిపతి డా.దిలీప్ వెంకట కుమార్, ఎం.ధరణికుమార్, డా.వీణా, కళాశాల చైర్మన్ డా.పల్లె కిషోర్, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా.బండి రమేష్ బాబు, ఏఓ డా.మనోహర్ రెడ్డి విద్యార్థులను అభినందించారు.

బొందలవాడలో స్వచ్ఛ ఆంధ్ర

విశాలాంధ్ర-నార్పల : మండల పరిధిలోని బొందలవాడ గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ఉపసర్పంచ్ వెంకట నరసానాయుడు ఆధ్వర్యంలో గ్రామంలోని అర్థిటి స్కూల్ పరిసరాలలో అధికారులు, ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు శుభ్రం చేశారు. గ్రామంలో 36 ఇంకుడు గుంతలు మంజూరు కావడంతో ఇంకుడు గుంతలు తవ్వడాన్ని ప్రారంభించారు. తడిచెత్త, పొడిచెత్త వేరు చేసి చెత్త బండి వచ్చినపుడు వేస్తే ఎరువులు తయారు చేసేందుకు వీలుంటుందన్నారు. ఎంపీడీవో గంగావతి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో పారిశుద్యం పూర్తిస్థాయిలో చేపడతామన్నారు.

పెనుకొండ 15వ వార్డులో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్

విశాలాంధ్ర-పెనుకొండ: ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు శనివారం పెనుకొండ మున్సిపా లిటీలోని 15 వ వార్డులోని సంత మార్కెట్లో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. మార్కెట్ స్థలాన్ని చీపుర్లతో ఊడ్చి శుభ్రం చేశారు. టిడిపి నాయకులు వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్, టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు శ్రీరాములు, 15వ వార్డు ఇన్‌చార్జి బాబుల్ రెడ్డి, త్రివేంద్ర, రమణమ్మ, బాబి రెడ్డి, బందానూర్, చెంద్రాయుడు, సోము, గోపాల్ తదితరులు పాల్గొన్నారు అనంతరం మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్ మేము, మా పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రతి రోజు కొంత సమయం కేటాయిస్తానని ప్రతిజ్ఞ చేయించారు. స్వచ్ఛత కొరకు తడి చెత్త పొడి చెత్త వేరు చేయడంపై అవగాహన కల్పించడానికి ప్రయత్నిస్తామని తెలిపారు.

18, 19న రుణ దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు

విశాలాంధ్ర-నార్పల : ఫిబ్రవరి 18, 19న కార్పొరేషన్ల రుణ దరఖాస్తు దారులకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో గంగావతి తెలియజేశారు. బి.పప్పురు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు, గూగూడు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు, వెంకటాంపల్లి కెనరా బ్యాంకు, కేసేపల్లి బ్యాంక్ ఆఫ్ బరోడా, నార్పల స్టేట్ బ్యాంక్, నార్పల ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు, నార్పల యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆయా బ్యాంకుల పరిధిలో నమోదు చేసుకున్న అభ్యర్థులు వారికి కేటాయించిన తేదీల్లో ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ, కుల ధ్రువీకరణ పత్రాలు సర్టిఫికెట్లు తీసుకొని నార్పల ఎంపీడీవో కార్యాలయానికి రావాలని సూచించారు.

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ..

విశాలాంధ్ర-గుంతకల్ : గుంతకల్ మండల ప్రజలు సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని అనంతపురం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గుంతకల్ పట్టణంలో సిఐలు బి. మనోహర్ ఏపీ మస్తాన్ ఆధ్వర్యంలో గుంతకల్ పోలీస్ స్టేషన్లో సైబర్ క్రైమ్ పైలు అవగాహన కార్యక్రమం చేపట్టారు సైబర్ నేరాలు పట్ల ప్రజల ప్రముత్తంగా ఉండాలని ఈజీ మనీ ఆశ చూపి సైబర్ నేరగాల్లో అకౌంట్లో ఉన్న డబ్బుల్ని మోసాలతో సహా చేస్తారని ప్రజలు సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సీలు మైక్ ద్వారా ప్రజలకు సూచించారు ఈ కార్యక్రమంలో ఎస్సై కొండయ్య పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు..

పరిశుభ్రతలో కఠినంగా ఉంటాం

ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరించిన ఎమ్మెల్యే దగ్గుపాటి

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: స్వచ్ఛ అనంతను చూడాలంటే ప్రజలు కచ్చితంగా సహకరించాల్సి ఉంటుందని పరిశుభ్రత విషయంలో ఇకనుంచి కాస్త కఠినంగానే వ్యవహరిస్తామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. స్వర్ణ ఆంధ్రా-స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా ఆయన 1వ వార్డులో పర్యటించారు. ఎర్రనేల కొట్టాల, మహాత్మా గాంధీ కాలనీలో పరిశుభ్రత చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలస్వామి, ఇతర అధికారులు, కూటమి నేతలు హాజరయ్యారు. ముందుగా మహాత్మాగాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కాలనీలో పరిశుభ్రత చర్యలు చేపట్టడంతో పాటు ప్రజలకు అవగాహన కల్పించారు. ఎమ్మెల్యే స్వయంగా ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరించారు. తడి చెత్త, పొడి చెత్త వేర్వేరుగా ఇవ్వాలని సూచనలు చేశారు. మహాత్మా గాంధీ కాలనీలోని ఆయుష్మాన్ సెంటర్ వద్ద మొక్కలు కూడా నాటి నీరు పోశారు. తాము మొక్కలు నాటి వెళ్లిన తర్వాత వాటిని సంరక్షించే బాధ్యతను స్థానికులే తీసుకోవాలన్నార పరిశుభ్రతలో అనంతను అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, లాలు, బాబా ఫక్రుద్దీన్, బాలాంజనేయులు, 1వ డివిజన్ టిడిపి నాయకులు జోగి రాజేంద్ర, చంద్రమౌళి, ఖాదర్, శ్రీనివాసులు, వైకుంఠం రమణ, రాము, రంగా, అల్లిపీరా, ముత్తువలి, సద్దానప్ప, జీలన్, బాబు, గౌస్, ధనుంజయ, సాయి,ముస్తఫా, నాగరాజు, వడ్డే వెంకటేష్ ,సర్దార్, టైలర్ మాబు రసూల్, వాల్మీకి గణేష్, మాజీ కార్పొరేటర్ రాజారావు, పద్మశాలి ఫెడరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పి ఎల్ ఎస్ మూర్తి, రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్ పాల్గొన్నారు.

త్రయంబకేశ్వరుని సన్నిధిలో ఎమ్మెల్యే సునీత

విశాలాంధ్ర-రాప్తాడు: ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటైన త్రయంబక్ పట్టణంలోని హిందూ పురాతన దేవాలయం గోదావరి జన్మస్థానంగా పిలిచే త్రయంబకేశ్వర్ శివాలయాన్ని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత శనివారం దర్శించుకున్నారు. సమాజంలోని ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

ప్రతి రైతు కొత్త ఐడి నెంబర్ కలిగిఉండాలి

విశాలాంధ్ర-శింగనమల: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు పట్టాదారు పాసుపుస్తకం కలిగిన ప్రతి రైతుకు ఒక కొత్త ఐడి నెంబర్ ని కలిగి ఉండాలని మండల వ్యవసాయ అధికారి అన్వేష్ కుమార్ తెలిపారు, రైతు భరోసా కేంద్రంలో రైతులతో సమావేశమై మాట్లాడారు ఆ ఐడి నెంబర్ పంట నమోదు, పీఎం కిసాన్, ఇన్పుట్ సబ్సిడీ ,ఇన్సూరెన్సు , రాయితీ విత్తనం లబ్ది చేకూరుతుందన్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో పంట ఉత్పత్తుల అమ్మకాలు, వంటి తదితర పనులకి తప్పనిసరన్నారు. రైతు సేవ కేంద్రాలలో ఉన్న వ్యవసాయ సిబ్బందిని కలిసి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని రైతులకు తెలియజేశారు.

యాడికిలో స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివాస్

విశాలాంధ్ర-యాడికి: ప్రతినెల మూడో శనివారం నిర్వహిస్తున్న స్వచ్ఛఆంధ్ర, స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా శనివారం ప్రభుత్వ కార్యాలయాల ఆవరణ సిబ్బంది స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. చీపురును పట్టి అపరిశుభ్రతను తొలగించి పచ్చని మొక్కలు నాటారు. ఆయా చెత్త బుట్టల్లో ఎలాంటి చెత్త వేయాలో సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీర్రాజు, ఈఓఆర్డీ శశికళ, ఏవో నాగేశ్వర్‌రెడ్డి పంచాయతీ సీనియర్ అసిస్టెంట్ లక్ష్మేంద్ర, సచివాలయ కార్యదర్శి రామ్ సతీష్, హౌసింగ్ ఏఈ లోకేష్ ఏపీ ఓ రమేష్ ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయకుమారిఅంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వివాహానికి హాజరైన ప్రముఖులు

విశాలాంధ్ర-యాడికి: జడ్పిటిసి బాలా అనంతమ్మ తమ్ముడు దేవర లక్ష్మీనారాయణ వివాహ ఆహ్వానం మేరకు గుంతకల్లు పట్టణంలోని గాయత్రి ఫంక్షన్ హాల్ లో శింగనమల మండలం తరిమెల గ్రామానికి చెందిన దేవర లక్ష్మీనారాయణ కుమారుడి వివాహ వేడుకకు యాడికి జడ్పిటిసి బాలా అనంతమ్మ యాడికి వైసిపి మండల సీనియర్ నాయకులు బాలా రమేశ్ బాబు, రాయల చెరువు గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త సి. వి.రమణా రెడ్డి శనివారం వివాహానికి హాజరై నూతన వధూవరులు సాయిచరణ్, శ్రావణి లను ఆశీర్వదించారు.